Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

అంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 26] AMARAVATI, MONDAY, 22nd JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd July, 2019.

## L. A. BILL No. 26 of 2019

**A BILL TO PROVIDE RESERVATION IN NOMINATED POSTS FOR POLITICAL UPLIFTMENT OF BCs, SCs, STs AND MINORITIES FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTIAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:

1. (1) This Act may be called the Andhra Pradesh (50 Percent Reservation to BCs, SCs, STs and Minorities in all the Nominated Posts) Act, 2019. Short title, Extent and Commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint:

2. In this Act, unless the context otherwise requires- Definitions.

(a) "Backward classes" mean the class or classes of people other than the Scheduled Castes and the Scheduled Tribes, who are socially and educationally backward, as may be notified by the Government of Andhra Pradesh in the State Gazette, from time to time.

(b) "Government" means the Government of Andhra Pradesh.

(c) "Minority", for the purposes of this Act, means a community notified as such by the Central Government;

(d) "Nominated Post" means Office to which an appointment is made or proposed by the Government;

(e) "Notification" means Notification published in the Andhra Pradesh Gazette and the word notified shall be construed, accordingly;

(f) "Prescribed" means prescribed by Rules made under this Act.

(g) "Scheduled Castes and Scheduled Tribes" shall have the meanings assigned to them respectively under Clause (24) and Clause (25) of Article 366 of the Constitution of India;

Reservation.

**3.** There shall be 50 % Reservation to BCs, SCs, STs and Minorities in all the nominated posts in all the Corporations / Agencies/ Bodies/Boards/ Societies /Committees functioning under all the Administrative Departments of the State of Andhra Pradesh.

(i) There shall be 50 % Reservation to BCs, SCs, STs and Minorities in respect of all the nominated posts of Chairpersons in all the Corporations / Agencies / Bodies / Boards /Societies / Committees, functioning under all the Administrative Departments of the State of Andhra Pradesh.

(ii) There shall be 50% Reservation to BCs, SCs, STs and Minorities in respect of all the nominated posts of Directors/Members in all the Corporations / Agencies / Bodies / Boards / Societies / Committees, functioning under all the Administrative Departments of the State of Andhra Pradesh.

(iii) There shall be 50% Reservation in the Nominated Posts of Directors/ Members in Every Corporation/Agency/Body/Board/ Society/ Committee, as a Unit.

(iv) There shall be a minimum of 50% reservation for women out of the reservation earmarked for BCs, SCs, STs & Minorities in their respective Reservations in the nominated posts.

(v) The above mentioned reservation is not applicable to the Bodies and Boards created under The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No. 30 of 1987) and The Wakf Act, 1995 ( Act No. 43 of 1995 )

**4.** The 50% reservation to BCs, SCs, STs and Minorities in nominated posts shall be apportioned as follows : Earmarking.

| Sl. No. | Category | Percentage of Reservation |
|---|---|---|
| 1. | BCs & Minorities | 29% |
| 2. | SC | 15% |
| 3. | ST | 6% |
| | **TOTAL** | **50%** |

**5.** General Administration Department shall be the Nodal Department to monitor the reservation in the nominated posts .The Administrative Department concerned shall submit information in respect of said reservation to the GAD which shall maintain the list of all such nominated posts. Nodal Department

**6.** (1) If any difficulty arises in giving effect to the provisions of the Act, the Government may, by order,make such provisions, not inconsistent with the provisions of the Act,as appear to them to be necessary or expedient for removing the difficulty: Power to remove difficulties.

Provided that no such order shall be made after the expiry of two years from the commencement of the Act.

(2) Every order made under this section shall as soon as, may be, after it is made, laid before each house of the State Legislature.

**7.** Unless otherwise expressly provided in this Act, the provisions of this Act and of any orders and rules made there under shall have effect, notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force or any instrument having effect by virtue of such law. Act to override the other laws.

Power to make rules.

8. (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Act.

(2) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government is committed to the up-liftment of Backward Classes, Scheduled Castes, Scheduled Tribes and Minorities politically and thereby, socially. It is the Government's commitment to the people of Andhra Pradesh to provide equal or more opportunities to BCs, SCs, STs and Minorities in line with the objectives of the Constitution of India.

The Government strongly feels that the lack of opportunities is the basic reason for the socio-political backwardness of these Communities. Therefore, providing opportunities in all possible ways to these Communities is the foremost priority of the Government.

Hence, the Government provides 50% reservation to above mentioned Communities in all the nominated posts in all the Corporations / Agencies / Bodies / Societies / Committees functioning under all the Administrative Departments of the State of Andhra Pradesh, for their political up-liftment and social development. This is basically to empower these Classes of Society to evolve themselves successfully.

Therefore, this Bill.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

## MEMORANDUM UNDER DELEGATED LEGISLATION

Clauses 1(3), 6 and 8 of the Bill authorizes the Government to issue notifications or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act. All such rules so made or notifications issued which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the Legislature of the State and will be subject to any modifications made by the state Legislature. The above provisions of the bill regarding Delegated Legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh (50% Reservation to BCs, SCs, STs and Minorities in all Nominated Posts) Act, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 26వ శాసనసభ బిల్లు

**బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్పసంఖ్యాకుల వారికి రాజకీయ పురోగతికి నామనిర్దేశిత పదవులలో రిజర్వేషనును సమకూర్చడానికి అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించడానికైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (అన్ని నామనిర్దేశిత పదవులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషన్) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికిని విస్తరించవలెను.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "వెనుకబడిన తరగతులు" అనగా, అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆయా సమయములందు రాష్ట్ర గెజెటులో అధిసూచించబడునట్టి సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన వర్గము లేదా వర్గములు అని అర్థము;

(బి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(సి) "అల్పసంఖ్యాక" అనగా ఈ చట్టపు ప్రయోజనము నిమిత్తము కేంద్ర ప్రభుత్వముచే అట్టి విధముగా అధిసూచించబడిన సామాజిక వర్గము అని అర్థము;

(డి) "నామనిర్దేశిత పదవి" అనగా ప్రభుత్వముచే నియామకము చేయబడిన లేదా ప్రతిపాదించబడిన పదవి అని అర్థము;

(ఇ) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు అధిసూచిత అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(ఎఫ్)"విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(జి) "అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు" సంవిధానములోని 366వ అనుచ్ఛేదములోని ఖండము (24) మరియు ఖండము (25)ల క్రింద వాటికి వరుసగా ఒసగబడిన అర్థములనే కలిగి ఉండవలెను;

రిజర్వేషన్.

3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క అన్ని పరిపాలక శాఖల క్రింద పనిచేయుచున్నట్టి అన్ని కార్పొరేషన్లు/ఏజెన్సీలు/నికాయములు/బోర్డులు/సొసైటీలు/కమిటీలలోని అన్ని నామనిర్దేశిత పదవులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(i) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క అన్ని పరిపాలక శాఖల క్రింద పనిచేయుచున్నట్టి అన్ని కార్పొరేషన్లు/ఏజెన్సీలు/నికాయములు/బోర్డులు/సొసైటీలు/కమిటీలలోని అన్ని ఛైర్‌పర్సన్ల నామనిర్దేశిత పదవులకు సంబంధించి బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క అన్ని పరిపాలక శాఖల క్రింద పనిచేయుచున్నట్టి అన్ని కార్పొరేషన్లు/ఏజెన్సీలు/నికాయములు/బోర్డులు/సొసైటీలు/కమిటీలలోని డైరెక్టరు/సభ్యుల అన్ని నామనిర్దేశిత పదవులకు సంబంధించి బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(iii) ఒక యూనిటుగా, ప్రతియొక కార్పొరేషను/ఏజెన్సీ/నికాయము/బోర్డు/సొసైటీ/కమిటిలో డైరెక్టర్లు/సభ్యుల నామనిర్దేశిత పదవులలో 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(iv) నామనిర్దేశిత పదవులలో వారి సంబంధిత రిజర్వేషనులో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు కేటాయించిన రిజర్వేషను నుండి మహిళలకు కనిష్టముగా 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(v) పైన పేర్కొన్నట్టి రిజర్వేషను, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లో 30వ చట్టము) మరియు వక్ఫ్ చట్టము, 1995 (1995లో 43వ చట్టము) క్రింద ఏర్పాటు చేయబడిన నికాయములు మరియు బోర్డులకు వర్తించదు.

కేటాయింపు.

4. బి.సిలు, ఎస్.సిలు, ఎస్.టిలు మరియు అల్పసంఖ్యాక వర్గములందరికి నామ నిర్దేశిత పదవులలో 50 శాతం రిజర్వేషను ఈ క్రింది విధముగా ఉండవలెను.

| వరుస సంఖ్య | వర్గము | రిజర్వేషన్ శాతము |
|---|---|---|
| 1. | బిసిలు, మరియు అల్పసంఖ్యాకులు | 29 శాతము |
| 2. | ఎస్.సిలు | 15 శాతము |
| 3. | ఎస్.టిలు | 6 శాతము |
| | మొత్తము | **50 శాతము** |

5. సాధారణ పరిపాలన శాఖ నామనిర్దేశిత పదవులలోని రిజర్వేషన్‌ను మానిటర్ చేయడానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుంది. సంబంధిత పరిపాలన శాఖ సదరు రిజర్వేషన్‌ల గురించి అట్టి అన్ని నామనిర్దేశిత పదవుల జాబితాను నిర్వహించే సాధారణ పరిపాలన శాఖకు సమాచారము అందిస్తుంది. నోడల్ శాఖ.

6. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏవేని చిక్కులు ఉత్పన్నమైనచో ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని సదరు చిక్కులను తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఆవశ్యకమని తమకు తోచునట్టి నిబంధనలను ఉత్తరువు ద్వారా చేయవచ్చును: చిక్కులు తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టము ప్రారంభమైన రెండు సంవత్సరములు గడచిన తరువాత అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువును అది చేయబడిన వెను వెంటనే రాష్ట్ర శాసనమండలి ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

7. ఈ చట్టములో ఇతర విధముగా స్పష్టముగా సమకూర్చబడిననే తప్ప, ఈ చట్టపు నిబంధనలు, ఏవేని ఉత్తరువులు మరియు అందు చేయబడిన నియమములు, ప్రస్తుతము అమలునందున్న ఏవేని ఇతర శాసనములో లేదా అట్టి శాసనము వలన ప్రభావము కలిగిన ఏదేని పత్రములో ఉన్నప్పటికిని ప్రభావమును కలిగివుండును. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

8. (1) ప్రభుత్వము, అధిసూచన ద్వారా, ఈ చట్టము యొక్క అన్నీ లేదా ఏవేని కొన్ని ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రభుత్వము వెనుకబడిన తరగతులు, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు, అల్ప సంఖ్యాకుల వారికి రాజకీయంగాను, సామాజికంగాను పురోగతిని కలిగించడానికి కృత నిశ్చయంతో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకుల వారికి సమానమైన లేదా మరింత మెరుగైన అవకాశాలు కల్పించడానికి భారత రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రభుత్వము సంకల్పించింది.

ఈ వర్గముల వారు సామాజికంగాను - రాజకీయంగాను వెనుకబడి ఉండటానికి ప్రథమ కారణం వీరికి తగినన్ని అవకాశాలు లేకపోవడమేనని ప్రభుత్వము గట్టిగా విశ్వసిస్తున్నది. అందుచేత సాధ్యమైన అన్ని మార్గాల ద్వారా వీరికి అవకాశాలు సమకూర్చడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతగా ఉన్నది.

అందుచేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన శాఖలన్నింటిలోని కార్పొరేషనులు/ఏజెన్సీలు/ నికాయములు/సొసైటీలు /కమిటీలలో గల నామినేటెడు పదవులలో పైన పేర్కొనబడిన వర్గాల వారికి 50 శాతం రిజర్వేషన్‌ను ప్రభుత్వం సమకూర్చదలచుచున్నది. అందువలన, వారు రాజకీయంగా పురోగతిని సామాజికంగా అభివృద్ధిని సాధించడానికి అవకాశం దక్కుతుంది. ఈ పద్ధతి వలన సమాజంలోని ఈ వర్గాలవారు స్వయంగా సాధికారతను పొందడానికి దోహదం కాగలదు.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 6 మరియు 8 అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీ చేయడానికి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ప్రాధికారమిచ్చుచున్నది. ఆ విధముగా చేయబడిన అన్ని అధిసూచనలు మరియు నియమములు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచవలెను. మరియు అవి శాసనమండలిచేయు ఏవేని మార్పునకు లోనై ఉండును. ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినవి.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (అన్ని నామనిర్దేశిత పదవులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషన్) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.